నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# నల్లగొండ

సోమవారం 23 అక్టోబర్ 2023
MONDAY, OCTOBER 23, 2023

NALGONDA

పేజీలు : 12
PAGES



సూర్యాపేట సద్దుల చెరువులో బతుకమ్మను నిమజ్జనం చేస్తున్న మంత్రి జగదీశ్‌రెడ్డి, ఆయన సతీమణి సునీత, ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్



నల్లగొండలోని రామాలయం వద్ద బతుకమ్మ ఆడుతున్న మహిళలు

# సద్దుల సంబురం

పల్లెపల్లెనా పూల పులకింత

## జిల్లా వ్యాప్తంగా ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

### ఉత్సాహంగా ఆడిపాడిన ఆడబిడ్డలు

సద్దుల బతుకమ్మ పండుగను ఆదివారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా జరుపుకొన్నారు. తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి గౌరమ్మకు పూజలు చేశారు. గ్రామ కూడళ్లు, ఆలయాల వద్ద బతుకమ్మల చుట్టూ మహిళలు, యువతులు సంతోషంగా ఆడిపాడారు. ఏమేమి పువ్వొప్పనే గౌరమ్మ.. ఏమేమి కాయొప్పనే గౌరమ్మ అంటూ పాటలకు అనుగుణంగా నృత్యాలు చేస్తూ హోరెత్తించారు. అనంతరం చెరువులు, కుంటల్లో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. మహిళలు వాయినాలు ఇచ్చి పుచ్చుకుని వెంట తెచ్చుకున్న సద్దులను ఆరగించారు. సూర్యాపేటలో మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, ఆయన సతీమణి సునీత, ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్ బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు. పలుచోట్ల మహిళా ప్రజాప్రతినిధులు ఉత్సాహంగా భాగస్వామ్యమయ్యారు.

మధ్య పేజీల్లో..





మునుగోడులో సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

# 26న మునుగోడుకు గులాబీ దళ పతి

### ప్రజా ఆశీర్వాద సభకు రానున్న సీఎం కేసీఆర్

- ఏర్పాట్లను పర్యవేక్షించిన ఎమ్మెల్యే కూసుకుంట్ల
- భారీగా తరలొచ్చేందుకు జనం సన్నద్ధం

7లో..

ఈ నెల 26వ తేదీన మునుగోడుకు బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ రానున్నారు. మధ్యాహ్నం 3గంటలకు నిర్వహించే ప్రజా ఆశీర్వాద సభలో ఆయన ప్రసంగించనున్నారు. బహిరంగ సభ కోసం పార్టీ నాయకులు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. మునుగోడులోని చౌటుప్పల్ రోడ్డులో బహిరంగ సభ కోసం స్థలం ఎంపిక చేశారు. గతేడాది ఆగస్టు 20న ఉప ఎన్నికల ముందు జరిపిన స్థలంలోనే మరోసారి సభ నిర్వహించనున్నారు. సుమారు 50 వేల మందికి పైగా జనం సభకు తరలివస్తారని అంచనా వేస్తూ అందుకనుగుణంగా చర్యలు చేపడుతున్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి, స్థానిక ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ఆదివారం సభ ఏర్పాట్లను పర్యవేక్షించారు. స్థానిక నేతలకు తగు సూచనలు చేశారు. మండలాలు, గ్రామాల వారీగా పార్టీ శ్రేణులతో సమావేశాలు నిర్వహించి సభ విజయవంతం కోసం దిశానిర్దేశం చేస్తున్నారు. సీఎం కేసీఆర్ సభను విజయవంతం చేయడం ద్వారా ఎన్నికలకు ముందే ప్రత్యర్థులకు గట్టి సవాల్ విసరాలని భావిస్తున్నారు.

– నల్లగొండ ప్రతినిధి, అక్టోబర్22(నమస్తే తెలంగాణ)

# విజయీభవ

### నేడు విజయ దశమి వేడుకలు



- శమీ పూజల్లో పాల్గొననున్న ప్రజలు
- సొంతూళ్లకు పయనమైన పట్టణవాసులు
- పల్లెల్లో పండుగ శోభ
- రాష్ట్ర ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపిన మంత్రి జగదీశ్‌రెడ్డి

2,IVలో..